VISALAANDHRA, VIJAYAWADA Phone 376 ఉదయం ** Regd No H. 203

విశాలాంధ్ర

702226

సంపుటి 15, సంచిక 335] విజయవాడ 10—3—1966 గురువారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	వీశెంయిద్వారా	పోస్టద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్సిన్ అమోఘ ఔషధము!!! వివరములకు గ్రంథరచయిత రామగుప్త
అమరజ్యోతి ఫార్మసీ, కాకినాడ-1, కర్నూలు జిల్లా.

జాతీయ సమ్మెను బలపరుస్తూ మార్చి 11న బొంబాయి బంద్

హింద్ మజ్దూర్ పంచాయత్ నిర్ణయం

సమ్మె విచ్ఛిత్తికి కొందరు కాంగ్రెస్‌వాదులు జరుపుతున్న ప్రయత్నాల వైఫల్యం

బొంబాయి, మార్చి 9

బోనస్ తదితర సమస్యలపై బొంబాయి జౌళికార్మికులు ఫిబ్రవరి 28 నుండి సాగిస్తున్న నిరవధిక సమ్మెను బలపరుస్తూ మార్చి 11 న 'బొంబాయి బంద్'ను ఏర్పాటు చేయడానికి యస్ యస్. పి నాయకత్వాన గల హింద్ మజ్దూర్ పంచాయతీ నిన్నరాత్రి నిర్ణయించింది.

గత పదిరోజులుగా సాగుతున్నబొంబాయి జౌళి కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కాంగ్రెసువాదులు సాగిస్తున్న తీవ్ర ప్రయత్నాలను బయ్యు చేయడానికి, తమ సమ్మెను ఐ ఎన్ టి యు సి నిర్వహించినట్లు తెలుపుతూ సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు హిందూమజ్దూర్ పంచాయత్ నాయకులు అయిన శ్రీ పెన్సెకెర్ గతరాత్రి ఒక ప్రకటనచేశారు

శ్రీ పెన్సెకెర్ ఆదిలో ఈ సమ్మెను వ్యతిరేకించిన ఎంగరి 'ఏకాంధ్ర పోరాటంపై విచితమే.

తాము మార్చి 11 న బొంబాయి బంద్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఆందరూ ఏ మ్మె విచ్ఛిన్నకరం ఆటలను కట్టించి జౌళి కార్మికుల సమ్మె పోరాటాన్ని బలోపేతపరచవలసిన్నామని ఆయన వివరించారు

జౌళి కార్మికుల సమ్మె విషయంలో జాతీ పెన్సెకెర్ మొదటినుండి హింద్ మజ్దూర్ పంచాయతీ నాయకులు, తటస్థంగానున్న విషయం పాఠకులకు విదితమే.

హింద్ మజ్దూర్‌సంఘ్ కూడ బొంబాయి జౌళి కార్మికులలో ఒక పోటీ సంఘాన్ని ఏర్పాటుచేసింది

జౌళి సమ్మెలో కార్మికులు సూటికి నూరు పాళ్ళు సార్వత్రికమైక సమ్మె ఎదిరోజులుగా జయప్రదం గా సాగుతున్న ఎవయం హింద్ మజ్దూర్ ఎంపాయతీ కార్యకర్తలకు కనువిప్పు కలిగించింది.

ఈనేపథ్యంలో నిన్నరాత్రి హింద్ మజ్దూర్ పంచాయతీ సమీక్షమైన తుల్లతరువాత పై నిర్ణయం తీసుకొన్నది

విన్నటినుండి బొంబాయిలోని పారిశ్రామిక ప్రాంతాలలోను కార్మికుల ప్రాంతాలలోను పెద్ద ఎత్తున పాయధ పోలీసులు గస్తీతిరుగు తున్నారు

కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ తుషార్ పావర్ నాయకత్వాన కొందరు కాంగ్రెసు వాదులు ఒక వూరేగింపుగా ఒ యు ఐ దేశ సమ్మెను విచ్ఛిన్నంచేయడానికి ఏనతంయత్నాలు పడ్డారు సమలోకి వెళ్ళారని వారు కార్మికు లను కోరిన ప్రయోజనం శేకూర్చింది

కేంద్ర రైల్వేమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ ప్రాబల్యంలోగల బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జౌళి యజమానులు తరపున సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఉపయోగిస్తున్న ప్రయత్నాలు ఏవల మవుతున్నాయి

కాస్టోర్సో కారుణ్యం

తనను హత్య చేయబోయిన వారికి ప్రాణభిక్ష

హవానా మార్చి 9

క్యూబా ప్రధాని ఫైడెల్ కాస్ట్రోను తాము హత్య చెయ్యడానికి కుట్ర పన్నిన వివయం యధార్థమేనని అంగీకరించిన నలు గురు కుట్రదారులను చివరికణంలో ఉరిశిక్షనుండి కాస్ట్రోయే కాపాడి ప్రాణభిక్ష పెట్టారు

నిందితులు సలుగురినైన సైనికకోర్టు విచారణ జరిపి శిక్ష విధింపనున్న తరు ణంలో ప్రభుత్వప్రాసిక్యూటర్‌కు నిందితులకు మరణశిక్ష విధింపవద్దని కోపతూ కాస్ట్రో లేఖ పంపాడు,

ప్రధాని చేసిన ప్రాసిక్యూటర్ కోర్టులో వదినివిపినంగా నిందితులతో ఎలా ఆక్కడి వారవమ హుద్దాన్నాడు చేశారు.

నిందితులలో ఇద్దరు క్యూబా ఉన్నర సైనికాధికారులు కూడా వున్నారు.

చీరాల ఐ.ఎల్.టి.డి. కార్మికులచే నిరాహారదీక్ష

చీరాల మార్చి 9

మార్చి 2 వ తేదీనుండి నిరాహారదీక్ష వహించినయున్న వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వెడవల్లి శ్రీరాములు గారి ఎట్ల పాపు భూమి పూవకంగా నిన్న ఎనిమిదవ నిరాహార దీక్షతోచేశారు.

అంతకుముందు 7 వ తేదీ సాయంత్రం శ్రీ శ్రీరాములుగారు దీక్షవహించి యుండిన స్థలంలో జరిగిన బహిరంగసభ జరిగింది. శ్రీమతి వెడవల్లి జవవరెడ్డమ్మ స్థానిక కాసన సభ్యురాలు శ్రీశారద్గమూర్తి లక్ష్మీనారాయణగార్లు పాలాతు కార్మికుల కోర్కెల సామంజస్యాన్ని గూర్చి మాట్లాడారు. స్టాఫ్ అసోసియేషన్ తరపున వెడలిన శ్రీ శేష్ తూపణం కూడా మాట్లాడారు

ఈ బహిరంగసభ, వట్టుదలనుదూపన కంపెనీ మేనేజిమెంటు రిజర్వుపోలీసులను బందోబస్తుకై పిలిపించుకొంది

స్టాఫ్ కౌన్సిల్ నిర్వహణలో వైఫల్యం

హైద్రాబాద్ మార్చి 9

హైద్రాబాద్‌లోని నైక్రసేరియట్ కమిటీ తరపున్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం మొన్న జరిగింది. యస్. జి వోం సంస్థ నోటీసు యిచ్చిన స్టాఫ్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని మేర్పాటు చేయనందుకు వారాలు చేయగల మని యస్. జి. వోం ప్రతినిధులు అన్నారు

1965 నవంబరులో ముఖ్యనమస్యను వర్చించేందుకు వీలుగా సమావేశం ఏర్పాటు చేయాలని, యస్. జి. వోం సంస్థ ఒక నోటీసు జారీచేసింది. మారునెలలు జరిగినా ప్రధాన కార్యదర్శి సమావేశం యేర్పాటు చేయలేదు. తయన స్టాఫ్ కౌన్సిల్‌కు అర్థశక్తిలుకూడా.

మొన్న జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యెన్నిచెప్పినా యస్ జి వోల ప్రతినిధులు సంతృప్తి పొందలేదు. వలితంగా సమావేశం వాయిదావడింది

చాంబ్ బోరియన్ రంగంలో పాకిస్తాన్ ఖాళీ చేసిన ప్రాంతాన్ని ఆక్రమించుకోనడానికి వెళ్ళుతున్న భారతీయ సైనిక శకటాలు

సుదీర్ఘ సమస్యపై మంత్రివర్గ ఉప సంఘం చర్చలు

న్యూఢిల్లీ మార్చి 9

వంకాబీ సుదీర్ఘ సమస్యపై మంత్రివర్గ ఉప సంఘం నేడుదయం కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌తో చర్చలు జరిపింది.

ఈ చర్చలు గంటలు గా జరిగాయి

ఈ సమావేశంలో హోంమంత్రి నందాతో బాటు, రక్షణమంత్రి చవన్, జగజీవన్ రామ్ పంజాబ్‌వెడ్డిగార్లుకూడా పాల్గొన్నారు

కాంగ్రెస్ కార్యవర్గం ఈ విషయమై ఈ రోజు పాయంత్రం సమావేశం కాబో తున్నది

పంజాబ్ నుండి వచ్చిన జనసంఘ్ ప్రతినిధివర్గం ఒకటి కాంగ్రెస్ అధ్యక్షునితో ముప్పావుగంట చర్చలు జరిపింది.

ఫోర్జరీ సంతకాలతో సొసైటీ ధనాపహరణ

చింతలపూడి తాలూకా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుని చర్య

(విశాలాంధ్ర విశేషకి)

హైద్రాబాద్ మార్చి 9

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు సంతకాలు ఫోర్జరీచేసి రెండువేల నాలు వందల రూపాయలు అపహరించినట్లు ప్రభుత్వం జరిపిన దర్యాప్తులో తేలిందని, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ రోజు శాసనసభలో సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి తెలిపారు.

సొసైటి మేనేజిమెంటు సరిగా జరగ లేదని 17 గురు సోసైటీ సభ్యులు ప్రభుత్వానికి పిటిషన్ వంగిన సంగతి యధార్థమేనని అన్నారు

1965 నవంబరు నాల్గవతేదినుంచి ఆ సొసైటీని ప్రభుత్వం రద్దు చేసిందని ప్రభుత్వ ఉత్తర్వును ఆమలు జరపకుండా తర్వాత హైకోర్టు స్టే యిచ్చిందని మంత్రి తెలిపారు

సొసైటీ నిధుల్ని దుర్వినియోగం చేయ టమేగాక, ఫోర్జరీచేసి, డబ్బుకాజేసిన సొసైటీ అధ్యక్షునిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసు కొన్నదని శ్రీ వంకా సత్యనారాయణ ప్రశ్నించాడు.

ఈ విషయమై పోలీసు అధికారి దర్యాప్తు జరుపుతున్నారని మంత్రి చెప్పారు గత 10 నెలలుగా దర్యాప్తు కొనసాగుతున్నదని శ్రీ పిల్లలమర్రి ప్రశ్నకు మంత్రి జవాబుగా చెప్పారు.

కేసు దర్యాప్తును త్వరగా పూర్తిచేయ మని ప్రభుత్వం ఆకేసు వ్యవహారాలు చూస్తున్న సర్కిల్ యిన్‌స్పెక్టరును కోరిం దని, అదే విషయాన్ని డిప్యూటీ రిజిస్ట్రార్ జిల్లా పోలీసు అధికారికి వ్రాశారని మంత్రి చెప్పారు.

కాను అశ్రద్ధ ఉన్న నాళ్ళు దర్యాప్తు పూర్తికావని సర్కిల్ యిన్‌స్పెక్టరు బాహా టంగా చెబుతున్న సంగతి యథార్థం కాదా? అని శ్రీ వంకా అడిగాడు ఇటువంటి సర్కిల్-యిన్‌స్పెక్టరు దర్యాప్తును సరిగా చేస్తారని ప్రభుత్వం విశ్వసించుచున్నదా? అని ప్రశ్నించాడు

అంతట ముఖ్యమంత్రి తోక్యంచే ఇటువంటి కేసుల దర్యాప్తు త్వరగా జరిగే ట్లు చూడమని ఇన్‌స్పెక్టరు జనరల్‌ను వ్రాస్తామని వాగ్దానం చేసాడు.

మండవల్లి బి. డి. వో. పై సమితి సభ్యుల అభియోగం

జిల్లా పరిషత్ చైర్మన్ సమక్షంలో చెయ్యి చేసుకున్నట్లు శాసనసభలో వెల్లడి

(విశాలాంధ్ర విశేషకి)

హైద్రాబాద్ మార్చి 9

జిల్లా పరిషత్ చైర్మన్ సమక్షం లోనే, కృష్ణాజిల్లా మండవల్లి పంచాయతీ సమితి సభ్యులు కొందరు ఆ సమితి బి. డి. ఓ. ను కొట్టారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా పంచాయతీ రాజ్‌మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య నేడు శాసనసభలో చెప్పారు

నవంబరు 24 వ తేదీన సమితి 7 వ స్థాయీ సంపం సమావేశం జరగనవసివుం దని, ఉదయం 11 గంటలకు సమావేశం జరగవసినివుంకగా ఆ సైడ్‌కి ఒక్కసభ్యుడే వచ్చినందున ని డి ఓ. కోరంలేదని మరో వసిమీద వెళ్ళిపోయారని మంత్రి చెప్పాడు

తర్వాత స్థాయీ సంఘం సభ్యులు వచ్చి కోరం అయిందని బి డి. ఓ కోసం కబురు చేసి, మినిట్స్ పుస్తకం వంచమనికోరారని అయితే బి. డి ఓ మినిట్స్ పుస్తకం ఇవ్వ నిరాకరించారని తెలిపారు

"సాయంత్రం సమితి జనరల్‌బాడీ జరి గింది అకౌంట్స్ రిజిస్టరు యివ్వమని సభ్యులు కోరగా, తన సమక్షంలో సంతకాలు చేయాలని బి డి ఓ చెప్పారు. అప్పటకు జిల్లాపరిషత్ చైర్మన్‌కూడా వున్నాడు

ఉదయం మినిట్స్ పుస్తకం వంపమంచే ఇవ్వలేదని. ఉపసభ్యు సంతకాలు తనముందు పెట్టాలని బి డి ఓ అంటున్నారని, ఆయనకి మర్యాద తెలియదని సమితి అధ్యక్షుడు చ్వాబ్సినిందారు మర్యాద గురించి తనకేమీ బోధచేయవక్కరలేదని బి డి ఓ తిరిగి జవాబు యివ్వగా కొందరుసభ్యులు ఆయన్ను ఎట్టుపకొట్టారు అని మంత్రి చెప్పాడు

మంత్రి యింకా యిలా చెప్పాడు.

'ఈ ఘటనపై దర్యాప్తు జరవవలసిందిగా కలెక్టరు పోలీసులను కోరాడు

బి డి ఓ ను కొట్టారని కొందరు సమితి సభ్యులు చెప్పుగా కొట్టలేదని కొందరు చెబుతున్నారని కలెక్టరు వివేదిక తెలుపు లోంది. కొందమంది యస్ ఇ ఓ లుకూడా బి డి ఓ ను కొట్టలేదని అంటున్నారు

ఇది ఒక సక్కటిక రెండవ ఎకం వాదేమి చెబుతున్నారో చెబుతారా? అని వావిలాల ప్రశ్నించారు.

శ్రీ వావిలాల యింకా యిలా అన్నారు.

సమితి ఆమోదించిన ఎకరాకు రబ్బు కేటాయించవలసిందిగా ఉదయం చెల్కి జిల్లా ఎరిషత్ చైర్మన్, పంచాయతీ సమితి అధ్యక్షులు బి. డి ఓ ను కోరారు

అందుకా ఉద్యోగి అంగీకరించలేదు

స్థాయీ సంపం సమావేశానికి ఆయన్ను పిల్చినివ్వకుండా ఆపుచేసారు. ఉదయం స్థాయీ సంపం సమావేశానికి బి డి ఓ రాలేకపో ప్రతిఒకం ఏర్పాడు చేసిన నంచర్భంలో ఈ ఘటన జరిగింది.

చెప్పుతో బి డి ఓను కొండం సభ్యులు

(మిగతా 9 వ పేజీలో)

కృష్ణా డెల్టాలో ఈయేడు ఆలస్యంగా నీటి సరఫరా

శాసనసభలో ఇరిగేషన్ మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 9

కృష్ణాడెల్టా భూములకు ఈ సంవత్సరం నీళ్ళను ఆలస్యంగా విడుదల చేసే అవకాశం వుందని, అందువల్ల నాయకుళ్ళ విషయంలో రైతులుజాగ్రత్తవహించాలని ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ ఎస్ నిజలింగారెడ్డి నేడు తనశాఖ వద్దుపై జరిగిన చర్చకు జవాబు చెపుతూ ప్రకటించారు.

నాగార్జునసాగర్‌లో నీటిమట్టం తగినంతగా లేదని, నీటిమట్టాన్ని 400 అడుగుల వరకు పెంచడానికివీలుగా 300అడుగుల ఎత్తులోగల డైవర్షన్ టన్నెల్‌ను కట్టివేయాలని ప్రభుత్వం నంకల్పించిందని, 400 అడుగుల ఎత్తుకు నీటిమట్టం పెరిగినాక సీజన్ మొదలుకు నిర్ణయించాలని అన్నారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత ను కేంద్రం స్వీకరించేట్లు చేయటానికి రాష్ట్రప్రభుత్వం చేయగల యత్నమంతా చేసినదన్నారు.

ఈ ఏడాది జూన్ నాటికి సాగర్ కింద 5 లక్షల ఎకరాలకు నీరు అభ్యమవుతుందని చెప్పారు

సాగర్ మీదుగా రైలు వంతెన నిర్మాణం గురించి పరిశీలించడానికి ప్రత్యేకంగా ఇంజనీర్‌ను నియమించాలన్నారు

పంజాబ్ నేషనల్ బ్యాంకుపై దర్యాప్తు కొనసాగుతున్నదని రాజ్యసభలో ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ మార్చి 9

వంకాబీ నేషనల్ బ్యాంపు మీన దాని ఆఫీసర్ల, ఉద్యోగులమీద వచ్చినవిశ్వాసంపై దర్యాప్తు యింకా కొనసాగుతున్నకరు నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌదరి అన్నారు.

ఈ దర్యాప్తుపై కొన్ని నివేదికలు అందా యనీ, ప్రభు శ్రేయస్సు దృష్ట్యా వివరాలు, తీసుకొనలోడే వర్యాలను గురించి తెలియ జేయడం గూడరని అబ్జర్వ్ మనీ ప్రశ్నకు జవాబు చెబుతూ ఆయన అన్నాడు.

ఏలేరు ఆయకట్టుపై కొత్త శిస్తురేట్లు

శాసనసభలో రెవిన్యూమంత్రి ప్రవేశపెడుతూ శ్రీరామచంద్రారెడ్డిప్రసంగం

హైద్రాబాద్ మార్చి 9

తూర్పు గోదావరిజిల్లా ఏలేరు నదికింద గల 37 వేల ఎకరాల ఆయ కట్టుపై ప్రత్యేకం విధించబడిన ప్రత్యేక భూమిశిస్తు రేట్లను రద్దుచేసి అన్ని భూము లపైన మొదటి మాగాణి వంటను ఎకరాకు రు 24 ల చొప్పున, రెండవపంట పెట్టినట్లయితే దానిపై ఎకరాకు రు 12/- చొప్పునశిస్తు విధించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు రెవన్యూఎస్టిమేట్సును, జిల్లా ఎరిపాంతే వర్తమాన శాసనసభలో ప్రవేశపెట్టుకూ పెట్టిందు చేసారు

రెవిన్యూఎస్టిమేట్సు ప్రకారం 37 లక్షలు, జిల్లా వరి పాంత వర్తమాన 7 కోట్లు ఉమరాదాయంకు నష్టమనిశిహారంక్రింద 37 లక్షలు బడ్జెట్‌లో కేటాయించవలసింది

శ్రీ రామచంద్రారెడ్డి తన ప్రసంగంలో క్రింది విషయాలు తెలియజేశారు చెంపుచు కొన్నంలో మూపుకొనివున్న ఏలేరు ఆయ కట్టు లాంటి నదీ ఆయకట్టుము ఒకే జూదారంక్రింద ఆయకట్టుగా ఎరిగోంచాలా వద్దు అనే నమస్య పరిశీలించడానికి విధించాలని ప్రభుత్వం నియమించిన కమిటీ తన నూచనలను ప్రభుత్వానికి తెలియ చేసింది ఏలేరుకింద మూములు ఒకే జూదారంక్రింద ఆయకట్టుగానవరిగించడానికిమిటీ చేసిన నూచన ప్రభుత్వం ఆమోదించింది

ఇతర జిల్లాదారాలకింద ఆయకట్టు నివ

(మిగతా 9 వ పేజీ)

ఆడిటర్ జనరల్ నిరంకుశ ధోరణి

లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 9

అఖిల భారత నాన్‌గెజిటెడ్ ఆడిట్ అకౌంట్సు సంఘాన్ని గుర్తించడం వివయంలో కంట్రోలర్, ఆడిటర్ జనరల్ నిష్టియంకోసం ఎదురుచూడవలసిందిగా లోక్‌సభ నభ్యులకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ నచీన్‌చౌదరి విజ్ఞప్తి చేశారు సభ్యులు సహాయ నహకారాలతో వుండాలనుకుంటే ఆ సంఘం ఆఫీసు బేరర్లను కార్యవర్గాన్ని ఎన్నుకోనేం చూడాలని చెప్పారు.

రాజ్యసభలో శ్రీ బి ఆర్. భగత్ చేసిన ప్రకటనలపంటిదే, వదువును ప్రశ్నల లిఖి సమాధానం చెబుతూ, చవీన్‌చౌదరి ఒక ప్రకటన చేశారు.

ఆడిటర్ జనరల్, హోంమంత్రి ఆర్థిక మంత్రి వీరికి ఎవరు ఆ సంఘాన్ని గుర్తిస్తారని, ఆ బాధ్యత పూర్తిగా ఎవరికైనా వుంచవీ శ్రీ ఎస్. ఎం జోషి ప్రశ్నించారు.

రాజ్యాంగవద్దం ప్రకారంఆడిటర్ జనరల్ చవిస్థితి విలక్షణమైనదని ఆర్థికమంత్ర చెప్పారు. సంఘాన్ని గుర్తించడం, విషయంలో ఆయన తీసుకునే నిర్ణయంపట్ల ప్రభుత్వం తన చయసూచిని ఉపయోగిం చడం అనే నమస్య లేదని, ఆడిటర్ జనరల్ తీసుకున్న హేతుబద్ధమైన నిర్ణయాన్ని బలవనపడం జరుగుతుందనీచెప్పారు హేతు బద్ధంకాని నిర్ణయం తీసుకోవద్దని ఆయనకు చప్పించవచ్చునని చెప్పారు.

కేంద్రప్రభుత్వ ఆడిటర్ జనరల్ అఖిల భారత నాన్-గెజిటెడ్ ఆడిట్ అకౌంట్సు సంఘ గుర్తింపును పునరుద్ధరించడంలో హేతుబద్ధమైన పద్ధతి అవలంబిస్తున్నారని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ రాజ్యసభలో చెప్పారు.

ఆడిట్, అకౌంట్సు కాని ఉద్యోగుల సంఘాన్ని గుర్తించకుంటా ఆడిట్ జనరల్ అనుసరిస్తున్న విధానంపై శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు) శ్రీ వాజపాయ్, శ్రీ తెంగారి (జనసంఘ్)లు ప్రశ్నించారు

ఆ సంఘాన్ని గుర్తించకుండా ఆడిటర్ జనరల్‌సంపాదిస్తానని, అది ఆలాకానసాగిపోవలసిందేనా అని వాజపాయ్, ఆడిటర్‌జనరల్ చాలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వున్న దృష్ట్యా ఆయనపై చర్య తీసుకోవాలని తెంగారి చెప్పారు.

గౌరవ సభ్యులు తీవ్ర ఆరోపణలు వున్నా యని పేర్కొని వాటిని సమగ్రంగా పేర్కొన కుండా ఆడిటర్ జనరల్‌పై చర్య తీసుకోవా లని కోరడం విచారకరమని భగత్ విచారం

(మిగతా 9 వ పేజీలో)

పోలీస్ చౌకీలోనే బ్రూ దం

ఇద్దరు పోలీసుల అరెస్టు

కాంనగర్, మార్చి 9

ఇక్కడ పోలీసు చౌకీలోనే పోలీసులు మరికొందరిలో కలసి బూదమాయతున్నారనే నేరంపై ఇద్దరు పో లీసు లను దిప్యూటీ సూపరింటెండెంటు అరెస్టు చేశారు

విశాలాంధ్ర
ఉగాది ప్రత్యేక సంచిక
తెలుగుజాతి పర్వదినమైన ఉగాది పండుగ సందర్భంగా
'విశాలాంధ్ర' ప్రత్యేక సంచిక
మార్చి 23 వ తేదీన వెలువడుతుంది
★
తెలుగువారు జీవితాన్ని చిత్రించే వ్యాసాలతోను, కథలతోను, "విశాలాంధ్ర' ఉగాది సంచిక పర్వాంగ సుందరంగా వెలువడుతున్నది, ఈ సదవకావాన్ని వ్యాపార ప్రకటనకర్తలు, యథోచితంగా వినియోగించుకొని యథాప్రకారం మాతో సహకరింపగలరని ఆశిస్తున్నాం
పాఠకులు, ఏజెంట్లు వెంటనే తమ కాపీల రిజర్వు చేయించుకో గోత్తం
— మేనేజరు 'విశాలాంధ్ర'

అల్వాబాద్‌లో ఆకలి చావులు

ఆహార మంత్రి అస్తవ్యస్థ సమాధానానికి లోక్‌సభలో నిరసన

న్యూఢిల్లీ మార్చి 9

అల్వాబాద్‌లోగాని, ఉత్తర ప్రదేశ్‌లోని మరే యితర ప్రాంతాలోగాని ఆకలిచావులు లేవని కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం చేసిన ప్రకటనకు ప్రతిపక్షాల సభ్యులందరూ తీవ్ర నిరసనను వ్యక్తంచేస్తూ మంత్రి సమాధానం సంతృప్తికరంగా లేదని పేర్కొన్నారు

శ్రీ మధులిమాయె, మరికొందరు కలిసి అడిగిన అనుబంధ ప్రశ్నకు ఆహారమంత్రి జవాబు చెప్తూ సభ్యులు పేర్కొన్న ఘటనను గురించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దర్యాప్తు జరిపించిందనీ, నిజంగా అంటున్న మూడు మరణాలు ఆకలిచావ్లుకావనీ అన్నారు

'ఆకలిచావు అంటే ఏమిటో ఆహార మంత్రి నిర్వచనం చెప్పాలని సోషలిస్టు సభ్యులు పట్టుబట్టడంతో ఒక దశలో సభా కార్యక్రమం స్తంభించిపోయింది

ఆహార మంత్రి సుబ్రహ్మణ్యంపై చేసిన కొన్ని వ్యాఖ్యానాలను ఉపసంహరించు కోవడానికి నిరాకరించి, ఒక సోషలిస్టు సభ్యులు వభమంచి బయటకి వెళ్ళిపోయారు

ఆహారమంత్రిపై చేసిన వ్యాఖ్యానాన్ని ఆ సభ్యుడు ఉపసంహరించు కోనయినా చెయ్యాలి లేదా సభనుంచి వెళ్ళిపోనవాలి అని స్పీకర్ స్పష్టం చేశారు

అంతట సభనుంచి బయటికి పోవటానికే ఆ సభ్యుడు అంగీకరించారు.

'నిజంగా ఆకలిచావులే జరిగితే ప్రభుత్వ దృష్టికి రాపండా ఉండటం జరగదు వచ్చిన వ్యక్తిని ప్రతిపక్షాలు ఊరేగింపకుండా పదలి పెట్టవు" అని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆహారమంత్రి అన్నారు

యుపిలోని కదువు ప్రాంతాలో మరణాలసంబంధ సంబంధించిన వాస్తవికవాలు సభకు అందచేయాలని, తద్వారా అందినరిగా లేక ఎంతమంది మరణించిందీ సభ్యులు తెలుసుకోవడానికి వీలుకుంటుందని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ రిమాండ్ చేశారు

"ఆ లెక్కలన్నీ ఉన్నవో లేవో మీరు తెలియదు కానీ యుపి ప్రభుత్వానికిస్తాను" అని ఆహారమంత్రి అన్నమిపట సోషలిస్టు సభ్యులు మళ్ళీ ప్రశ్నలతో దాడిచేశారు.

పుష్టికరమైన, చాలినంత ఆహారంలేకపో వడంవల్లనే దొరకుటంలేదనేది అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు.

తగినవద్దని స్పీకర్ సభ్యులను కోరారు.

ఆకలివల్ల మరణించారో: కాదో శ్వేత పత్రం విడుదల చేయడానికి కొంచెద్ద ఏమిటని లోహియా ప్రశ్నించారు ఎన్ని గ్రామాలలోపు తిండితింటే ఎస్తారోకూడా చెప్తారా? అని అడిగారు.

ఆరోగ్యంగా ప్రకటనాయికి ఎన్ని కాలరీలు తిండికావాలో చెప్పమని శ్రీ కివన్ ఎట్నాయక్ అన్నారు

ఈ విషయాల్లో తాను నిపుణుడను కానని ఆహారమంత్రి చెప్పారు

కృపాలానీ మాట్లాడుతూ "తిండిలేకపోతే పెంటనే చావకపోవచ్చు తిండి లేకుండా 70 లేక 80 రోజులు కూడా జీవంచవచ్చు అయితే సరైన తిండిలేకపోతే వీరా రోగాలు వచ్చి తద్వారా తర్వాత మరణించటంనభవం అందువల్ల తిండికొరత కారణంగా వచ్చిన రోగాల వాతవడి ఎందరు మరణించారన్నది కావాలి అన్నారు

(మిగతా 9 వ పేజీలో)

విశాలాంధ్ర

జాతీయ విధానాలకు ప్రభుత్వ విద్రోహం

వివిధ రంగాలలో ప్రజా ఆసంతృప్తి తీవ్రరూపం ఎందుకు ధరిస్తున్న దో గ్రహించగల శక్తి ప్రతిపత్తివర్గాలకు వుంటున్నది. ప్రతి పక్షాలు పరిస్థితులను స్వార్థప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారనీ, దౌర్జన్యాన్ని ప్రోత్సహిస్తున్నారనీ ఎన్ని కలలో ఓట్లు సంపాదించే ఎత్తుగడలు అవలంబిస్తున్నారనీ, ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నారు.

ఈ వ్యాఖ్యలన్నిటిని తిరిగి ప్రతి పక్షాలవారు ప్రభుత్వంపై చేయవచ్చు. నిజానికి అలా చేయటం నూటికి నూరు పాళ్ళు సమంజసం కూడా.

కాని వీటన్నిటికంటే ముఖ్యమైన అంశం ఒకటి వుంది. పరిస్థితుల వత్తిడి వల్ల అపుడపుడు, కొన్ని జాతీయ నిశాదాలను ఇవ్వటం. ఆ వెన్నెండనే తమను ఆకర్షించిన గుత్తవర్గాల కబంధ కౌగిలికి లొంగిపోయి, ఆ విషాదాలను వదలటమే గాక, తద్విరుద్ధమయిన మార్గంలో పరుగులెత్తడం ప్రభుత్వానికి అలవాటైంది. ఇది ఎంత దాపు తుందామన్నా దాగని సత్యం.

జాతీయ స్వయం సహాయకత్వం అనే నినాదాన్ని పాకిస్తాన్ మనపై యుద్ధం జరుపుతున్న కాలంలో మాజీ ప్రధాని శాస్త్రి ఇచ్చారు. అది ఎంతో సరైన జాతీయ నినాదం. బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులు, మన కవసరమైన రక్షణసామగ్రిని మాత్రమే కాక, పరిశ్రమల కత్యవసరమైన ముడి సరుకుల దిగుమతిపై కూడా అంశాలు విధించటంతో ఆ నినాదం అత్యవసరమైంది.

కాగా ఆ నినాదాన్ని ఇచ్చి, ప్రధాని శాస్త్రి, తాష్కెంట్ వెళ్ళుతూవెళ్ళుతూ కృష్ణమాచారి రాజీనామాను ఆమోదించి వెళ్ళారు. విదేశీ ముడిసరుకుల దిగుమతిపై ఆంక్షలు విధిస్తూ, కృష్ణమాచారి తీసుకున్న చర్యలపట్ల అమెరికన్ వర్గాలు, వారి తాబేదారులైన భారతీయ బడా పెట్టుబడిదారులు కసిపట్టి, కృష్ణమాచారి రాజీనామాకు అవసరమైన పూర్వ రంగాన్ని సృష్టించారు. ఈ కబంధ కౌగిలి దుష్ప్రభావమే కృష్ణమాచారి కేంద్ర మంత్రి వర్గంనుండి తొలగటానికి కారణం.

జాతీయ స్వయంసహాయక నినాదం ఇచ్చిన మాజీ ప్రధాని తన చేతులతో ఆ నినాదాన్ని భూస్థాపితం చేయటానికి అవసరమైన చర్యలుకూడా తీసుకున్నారు.

నిరాదరణకు, ఆచరణకుగల వైరుధ్యం ఇంతకంటె దారుణమైన రీతిలో మరొకటి కనపడదు.

కొత్త ఆర్థికమంత్రి కసిన్‌చౌదరి, తన బడ్జెట్‌లో విదేశీ కంపెనీలకు అదనపు పదుపాయాలు కలుగజేశారు. విదేశీ దిగుమతులకు మరిన్ని పౌకర్యాలు కలిగిస్తానన్నారు. స్వయంపోషక ఆర్థిక వ్యవస్థ నినాదమనే మాట ఆయన ప్రసంగంలో మచ్చుకు కూడా కనపడదు.

ఆహార రంగంలో సరేసరి. స్వయంసమృద్ధి అనేమాటను కేంద్రం ఏనాడో గుంటనబెట్టిగంట వాయించింది.

ఆర్థిక దిగుమతులకు బదులు దేశీయ సరుకులను ఉత్పత్తి చేసేందుకు తీవ్ర కృషి చేయాలని గత జనవరిలో, దేశంలోని కార్మికవేత్తరనదన్ను తీర్మానించింది, ఆ సభలో స్వయం పోషక వ్యవస్థపై గంభీరోపన్యాసం చేసిన శ్రీ మనూభాయిషా, ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆర్థిక పరిశోధనాసంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ, కనీసం పరిహసించేంతపాటు విదేశీ దిగుమతులపై ఆధారపడక తప్పదన్నారు. ప్రణాళికాశాఖ మంత్రి అశోక్ మెహతా అదే సమావేశంలో మాట్లాడుతూ, స్వయంపోషక వ్యవస్థ నిర్మించ కోవాలన్నా ముందుగా విదేశీ సహాయంపై ఇతోధికంగా ఆధారపడక తప్పదని, మన విదేశాంగ విధానం అంతా అందుకనుగుణంగానే రూపొందించాలని బాహాటంగా తెలియజేశారు. డైపూర్ కాంగ్రెస్‌లోనూ ఇదే విధమైనసత్రాన్ని శ్రీ మెహతా ప్రవేశపెట్టారు.

రెండు నెలలు తిరగకముందే స్వయం పోషక ఆర్థిక వ్యవస్థ నినాదాన్ని, కేంద్ర పాలకులు బుట్టదాఖలు చేశారు. ప్రధాని గాంధీ అమెరికా యాత్రలో అశోక్ మెహతా కూడా పాల్గొంటున్నారు. ఇక ఈ యాత్ర ఎట్టి పరిణామం విస్తులో వేరే చెప్పవక్కరలేదు.

కాగా దేశంలోని పరిస్థితి ఏమిటి? ముడినరుకుల సప్లయిలేక పెక్కు పరిశ్రమలు ఇప్పటికే మూతపడ్డాయి. ఒక్క బెంగాలులోనేలోహేతర ఖనిజాలను వాడే, పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు మూతబడడంతో 1½ లక్షల మంది కార్మికులు నిరుద్యోగానికి గురి అయినారు.

రాగి అతి ప్రధానమైన ముడిసరుకులలో ఒకటి. రాగి దిగుమతులు బాగా తగ్గిపోయాయి. రాగికి బదులు అల్యూమినియం సరుకులను వాడవచ్చునని, పరిశోధకులునిర్ణయించారు. కాగాఅల్యూమినియాన్ని ఉత్పత్తిచేసే, ఇండియా అల్యూమినియం కంపెనీ కేరళలో వున్నది. కేరళలో ఇటీవల ప్రభుత్వం విధించిన విద్యుత్ కొరత మూలకంగా ఈ పరిశ్రమలో ఉత్పత్తి మందగించింది. విద్యుత్ కొరత దేశ మంతటా నేడు వ్యాపించింది. జలవిద్యుత్ కేంద్రాలపై ప్రధానంగా ఆధారపడటం వలన ఏర్పడుతున్న దుస్థితి ఇది. జల విద్యుత్ కేంద్రాల నిర్మాణం కంటే ధర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం ఎక్కువ ప్రయోజనకరం. కాగా అమెరికన్లు మొరటి నుండి, జల విద్యుత్ కేంద్రాలమ గురించే మనకు పలహారివ్వడం, ఆ పరిహాసం ప్రభుత్వం అనుసరించడం వల్ల ఏర్పడిన వైపరీత్యం ఇది.

ఈసమస్యలన్నిటినీచర్చించవలసింది ఎవరు? ప్రభుత్వం చర్చించారా? కాని ప్రభుత్వం ఈ విషయమై ఏవాదోఅస్త్ర పన్యాసం చేసింది.

కాగా ఇటివలి ఢిల్లీలో జరిగిన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ ఈ సమస్యలన్నిటినీ చర్చించింది. దిగుమతులకు బదులు ప్రత్యామ్నాయ సరుకుల వాడకాన్ని గురించి అనేక నిర్దిష్ట సూచనలు చేసింది. స్వయం సహాయక ఆర్థిక, వ్యవస్థ నిర్మాణానికి మార్గాలను తెలియ జేసింది. విదేశీ మారకం కొరత అతి తీవ్రంగా ఉన్న ఈనాడు ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని ప్రయివేటు పెట్టుబడి దారుల చేతులలో ఉంచడం అత్యంత ప్రమాదకరమని కనుక ఆ వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయాలని కోరింది.

ఈ కోర్కెలు కేవలం కార్మిక వర్గానికి మాత్రమే సంబంధించినవి కావు. యావత్ ప్రజానీకానికి సంబంధించినవి. స్వయం సహాయక ఆర్థిక వ్యవస్థ నినాదాన్ని ఆచరణలో అమలు జరుపుటకు తోడ్పడేవి.

కేవలం ఈ సూచనలు చేయటమే కాక, ఈ విషయాలపై పెద్ద పోరాటాలను జరిపాలని ఏ. ఐ. టి. యు. సి. తీర్మానించింది. ప్రస్తుత బొంబాయి బోనస్ సమ్మె పోరాటం ఈ ప్రజాపోరాటాలలో అంతర్భాగం.

జాతీయ నినాదాలను చేపట్టి పోరాడుతున్న దెవరు?

ఆ నినాదాలను భూస్థాపితంచేసి విదేశీ సహాయానికై పరుగులు పెడుతున్న దెవరు?

కార్మికవర్గం, జాతీయ నినాదాల కొరకు పోరాడుతున్నది. అధికారంలో ఉన్న పెట్టుబడిదారీ వర్గం, జాతీయ నినాదాలను త్యజించి, దేశ ప్రయోజనాలకు ద్రోహం చేస్తున్నది. దేశీయ, విదేశీయ గుత్తవర్గాల కబంధ కౌగిలికి లొంగిపోతున్నది. జాతీయ నినాదాలను మాటల్లోనైతం ఉచ్చరించటానికి వెను కాడుతున్నది.

యావజ్జాతిని కదలించివేసిన భారత పాకిస్తాన్ యుద్ధం ముగిసి ఆరు నెలలైనా కాలేదు. ఆ యుద్ధకాలంలో భారత ప్రజానీకంలో ఉద్భుద్ధమైన జాతీయ చైతన్యం, ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల విద్రోహంపట్ల పెల్లుబికిన విద్వేషం ఆరలేదు, ఆరలోదు, కాగా ఏఅమెరికన్ పాటన్‌టాంకులకో, సాబర్ జెట్లకో భారత సైనికులు హతులయ్యారో, భారత నగరాలు ధ్వంసమయ్యాయో, ఆ అమెరికన్ వర్గాలే మనకు అన్నదాతలైనట్లు కేంద్ర ప్రభుత్వం కీర్తిస్తున్నది. వారి సహాయం లేకపోతే, దేశానికి భవిష్యత్తే లేదన్నట్లు వర్ణిస్తున్నది. ఆహార పదార్థాలు, పారిశ్రామిక సరుకులు, యుద్ధాలు, గ్రాంటులు అన్నీ తిరిగి అమెరికానుండి రావలసినదేశప్ప గతి లేదనట్లు వ్యవహరిస్తున్నది.

అన్ని రంగాలలోనూ ఇదే నేటి దృశ్యం. ఈ పరిణామాలన్నిటిని గమనిస్తున్న ప్రజానీకం, ప్రభుత్వ దిగజారుడు విధానాలను పరికిరిస్తున్న ప్రజానీకం, ఆరునెలలు తిరిగి తిరగక ముందే జాతీయ నినాదాలకు, విధానాలకు ద్రోహంచేస్తున్న ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేయటంలో, విశ్వాసం కోల్పోవటంలో, ఆగ్రహం ప్రదర్శించటంలో ఆశ్చర్యమేముంది?

కాంగ్రెసు దుష్పరిపాలన స్వస్తికై సూత్రబద్ధ వామపక్ష ఐక్యత

ఢిల్లీ చర్చలలో ఎస్. ఎస్. పి. అనుచిత వైఖరి

ఫిబ్రవరి 12, 13 తేదీలలో ఢిల్లీలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశం యస్. యస్. పి. కి, కమ్యూనిస్టు పార్టీతో సహా ఇతర ఆలోచన పార్టీలకు మధ్య ఏర్పడిన విభేదాల పరిధిలో నిరవధికంగా వాయిదా పడింది. ఈ సమావేశాన్ని గురించి ఆసార్థాలను కర్థించే విధంగా పత్రికలలో వార్తలు వచ్చాయి. సమావేశాన్ని గురించి ఆసార్థాలను కర్పిస్తూ ఆయా పత్రికలలో ఈ క్రింది విధమైన శీర్షికలను పెట్టారు. "ఎన్నికల ఒప్పందంపై ఆలోచారపార్టీల మైపెయ్యం", (స్టేట్స్‌మన్) "ప్రతిపక్షాల ఐక్యతకు కమ్యూనిస్టుల వ్యతిరేకత" (హిందుస్తాన్ టైమ్స్), "వామపక్షాల ఐక్యతకు యస్.యస్.పి. విముఖత" (పేట్రియట్).

ఐక్య కార్యాచరణమ ముమ్మందుకు తీసుకొని పోయేందుకు, రానున్న జనరల్ ఎన్నికలలో వామపక్షం మధ్య ఐక్యతను సాధించే లక్ష్యంతో యస్. యస్.ఎస్.తో సహా వామపక్ష పార్టీల సమావేశాన్ని అత్యవసరంగా తిరిగి ఏర్పాటు చేయాలనే దృష్టితో మొన్న ఢిల్లీ సమావేశం నిరవధికంగా వాయిదా పడటానికి యస్. యస్. పి. దేవారభ్యత అని కమ్యూనిస్టు పార్టీపేర్కొనవలం జరగలేదు. ఈసమావేశాన్ని గురించి ప్రజలలో వాద ప్రతివాదాలు జరగకుండా విరోధిందడానికి నిర్ణయించడం ఉన్నిందం.

కాంగ్రెస్‌ప్రభుత్వంఅనునరిస్తున్న ప్రజావ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ప్రజాపోరాటాలను తీవ్రతరం చేయటానికి, వామపక్షం, ప్రజాస్వామిక శక్తులమధ్య ఐక్యత ఎంతో అవసరం. ప్రజాస్వామిక ప్రతిపక్షం బలపడటానికి, రానున్న జనరల్ ఎన్నికలలో సాధ్యమయినంతవరకు కాంగ్రెస్ గుత్తాధికారాన్ని బద్దలుకొట్టటానికి, అలాంటి ఐక్యత చాలా అవసరం.

అతివాద, ప్రజాస్వామిక శక్తుల ఐక్యత ప్రాధాన్యత దృష్ట్యానూ, వివిధ స్థాయిలలో ఈ సమస్యను అవగాహన చేసికొని, ఓర్పుతోనూ, రాజకీయంగానూ అతివాద, ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతా సాధన పోరాటంలో, ఎన్ని కష్టాలు ఎదురైనా ఒక్కొక్క అడుగే ముందుకు వేసుకుంటూ పోయేందుకునూను, ఢిల్లీ సమావేశంలో ప్రతిపాదన ఎందుకు పిల్లరిందో, వాస్తవ విషయాన్ని ప్రజలముందుంచటం అవసరం. వామపక్ష పార్టీలు డిసెంబరులో మూడవసారి సమావేశమైనప్పుడు "ఆ తర్వాత 1966 ఫిబ్రవరి 12, 13 తేదీలలో ఢిల్లీలో యస్., యస్. పి. కార్యాలయంలో జరిగే వామపక్ష పార్టీల సమావేశాన్ని" ఏకాభవలనించినా యస్. యస్. పి ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవక్ యాదవ్‌కు అధికార మివ్వబడింది.

శ్రీ రామసేవక్ యాదవ్ ఫిబ్రవరి సమావేశానికి 1966 జనవరి 29 న ఆహ్వానాలను పంపారు. అయితే ఈ ఆహ్వానాలను పంపేవారు అయిన ఈ సమావేశంయొక్క స్వరూపాన్నే పూర్తిగా మార్చివేశారు. ఆయన ఈ సమావేశాన్ని 'ప్రతిపక్ష పార్టీల సమావేశంగా రూపుచేసి. స్వతంత్రపార్టీ, జనసంఘ్, హిందూ మహాసభ, ముస్లింలీగ్‌లతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానించాడు.

ఈ సమావేశానికి అతివృష్టి నిరోధక, మరవాద పార్టీలను ఆహ్వానించే అధికారం ఆయనకు లేదు. అంతకుముందు సమావేశంలో పాల్గొన్న పార్టీలను మాత్రమే ఈ సమావేశానికి ఆయన ఆహ్వానించి వుండవలసింది. అంతేగాకుండా, మూడవసమావేశంలో "ఏవిధ రాష్ట్రాలలో వామపక్ష ఐక్య సంఘటనలలో భాగస్వాములైన పార్టీలన్నీకూడా ఆనిర్ణయవక్షంలో అతి ధారక సమావేశంలో పాల్గొన వచ్చును" అని తీసుకొన్న నిర్ణయాన్నుచసరించి ఆయా రాష్ట్రాలలో వామపక్ష ఐక్య సంఘటనలలో భాగస్వాములైన పార్టీ లనుకూడా ఈ సమావేశానికి శ్రీ యాదవ్ ఆహ్వానించి వుండవలసింది.

శ్రీ రామసేవక్ యాదవ్ పంపిన ఆహ్వానం అందిన వెంటనే, అంతర్గతంగా అతివాదపార్టీల సమావేశంలో ప్రతిపత్తిగల పార్టీలు ఈ సమావేశానికి ఆహ్వానించబడలేదని, ఆ సమావేశంలో పాల్గొనవలసిన అవసరం లేదని, ఆ సమావేశానికి హాజరుకాకూడదని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని ప్రకటించి, ఆ సమావేశానికి హాజరుకాకూడదని కోరుతూ ఆయా పార్టీలకు లేఖలు వ్రాశారు.

శ్రీ యోగీంద్రశర్మ
కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియట్ సభ్యుడు

ఏమైనప్పటికీ శ్రీ యాదవ్ ఏర్పాటుచేసిన అతివామపక్ష పార్టీల సమావేశానికి ముందుగానే యస్. యస్. పి నాయకులను అతివామపార్టీల ప్రతినిధులు కొందరు కలుసుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీ తరపున డాక్టర్ అహ్మద్, శ్రీ భూపేష్‌గుప్తా, ఆర్. యస్. పి. తరపున శ్రీ త్రిదిబ్ చౌదరి యస్, యస్. పి. కార్యాలయానికి వెళ్ళి యస్. యస్. పి. అధ్యక్షులు శ్రీ యస్.ఎం. జోషి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సేవక్ యాదవ్‌లతో సుదీర్ఘ చర్చలు సాగించారు. ఈ చర్చల్లో కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు ఆర్. యస్. పి. నాయకులు శ్రీ త్రిదిబ్ చౌదరితో కలసి, మూడవ అతివాద పార్టీల మాసేవ నిర్ణయాన్ననుసరించి అతివాద పార్టీల సమావేశాన్నిక్కడానివి మాత్రమే ఏర్పాటు చేయవలసిందిగా యస్.యస్.పి. నాయకులను వప్పించేందుకు ప్రయత్నించారు.

కాని యస్. యస్. పి. నాయకులు అంగీకరించలేదు. "కాంగ్రెసును ఓడించేందుకు దెయ్యంతోనైనాసరే సఖ్యం"అనే చారి విధానాన్ని ఏకరువు పెట్టడం మొదలెట్టారు, జనరల్ ఎన్నికలతోసహా ఆయా సమస్యలపై అభిప్రాయ నిరోధక, మరవాద శక్తులతోసహా అన్నిప్రతిపక్షశక్తులతో సఖ్యత వహించరాదని విధానమని చావునిర్మొహమాటంగా చెప్పారు. ఆదే సమయంలో ఏ పార్టీతోనైనాసరే కార్యక్రమంపై అంగీకారానికి, ఐక్య సంఘటనకు వారు వ్యతిరేకరమ చెప్పారు.

స్వతంత్రపార్టీ, జనసంఘాలు ఈ సమావేశానికి హాజరుకావటానికి నిరాకరించాయని, కనుక కమ్యూనిస్టుపార్టీతోసహా ఇతర అతివాదపార్టీలకు ఈ సమావేశం విషయంలో అభ్యంతరం ఉండనవసరంలేదని వారు చెప్పారు.

లభ్యమైన ఇతర అతివాద పార్టీలతో చర్చలు జరిపిన అనంతరం, గత అతివాద పార్టీల సమావేశాల్లో తీసుకొన్న నిర్ణయాలను, కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ క్రింది ప్రతిపాదనలు చేయడమైనది:

"ఫిబ్రవరి 12 సాయంత్రం సమావేశానికి మీరు పంపిన ఆహ్వానాలు, అన్ని ప్రతిపక్షాల సమావేశానికై ఉద్దేశించబడి ఉన్నందున, ఆ సమావేశానికి ముందుగా 12 వ తేదీ ఉదయాన అతివాద పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము."

శ్రీ రామసేవక్ యాదవ్ ఈ లేఖకు సమాధానం ఇవ్వకుండా వుండటమే కాకుండా ధాంతి మెదలంకుండా, వూరుకున్నారు.

ఏమైనప్పటికీ శ్రీ యాదవ్ ఏర్పాటుచేసిన అతివామపక్ష పార్టీల సమావేశానికి ముందురోజున

"మానవాళిపై ప్రేమ, అచంచల విశ్వాసాలే మా ఇతివృత్తం"

భారతదేశం పర్యటించ వచ్చిన సోవియట్ నృత్య, నాటకబృంద నాయకురాలి ప్రకటన

మద్రాసు, మార్చి 7

'నృత్యకళలో ఎండితులైన వారందరికీ భారత దేశం ఒక నృత్యనాత్మక మూలాధారం మేము కలగన్న యీ దేవతా లోకంలో ఆడుగు పెట్టడం మా కెంతో ఆనందంగా వున్నది" అని సోవియట్ నృత్య నాటక బృందం నాయకురాలు మదామ్ తిఖామిర్నోవా అన్నమాటలై మందిరంలో జరిగిన ఒక ఎత్తికా గోష్ఠిలో అన్నారు.

బృంద నాయకురాలిని మద్రాసు రాష్ట్ర సంగీత నాటక సంఘం కార్యదర్శి ఎస్ ఎస్ వి. సుందరం ఎరిచయం చేశారు.

మదామ్ తిఖామిర్నోవా ఎలేక్కువను తమ భావాలను తెలియజేస్తూ యిలా అన్నారు

'భారత - సోవియట్ సాంస్కృతిక ఆదాన ప్రదాన కార్యక్రమాన్నుసరించి భారత ప్రభుత్వం ఎంపిక చేసిన యీ నృత్య బృందం భారతదేశంలో వర్యటిస్తున్నది మీ నృత్య పాఠశాలను సందర్శించి నృత్యంలో అనుభవాన్ని పెంపొందజేసుకోడానికి యీ ఎర్పాట నను మేము వినియోగించుకొంటాము భారతీయ నృత్యాలు చూడడం సోవియట్ ప్రజలకు చాలా ఆనందం కలిగిస్తుంది అందువల్ల కొన్ని భారతీయ నృత్యాలు ప్రదర్శించడానికి మేము చాలా ప్రయత్నిస్తాము.

ఇందుకు ఉదాహరణగా ఆమె నెర్పి బాలకృష్ణ విద్వాంసుడు చేసిన 'శకుంతల' నృత్య నాటకాన్ని ఉదహరించింది ఇందులో మదామ్ తిఖామిర్నోవా శకుంతలగానూ, ఎ వి ఖిన్ దుష్యంతుడుగానూ నటిస్తారు

మద్రాసు కళాక్షేత్రంలో దక్షిణ భారతీయ భరతనాట్య ప్రవీణులు పదామ్ దామరోవా వివరయంకూడా ఆమె పేర్కొన్నారు

ఈ నృత్య నాటకబృందం సోవియట్‌దేశంలోని వివిధ నాటక సమాజాలనుండి యెంపిక చేసినవారితో కూడివున్నది. వివిధ జాతులకు చెందినవారు ఇందులో వున్నారు 'విద్వాంసులకి పూర్వం చూస్కో, పెట్రోగ్రాడ్ (ప్రస్తుత లెనిన్‌గ్రాడ్)లలో రెండు నృత్య నాటక సమాజాలు మాత్రమే వుండేవి. కాని ఇప్పుడు దేశవ్యాప్తంగా 87 నృత్య నాటక సమాజాలు వున్నాయి

విదురిస్తున్న 'అందరత్తె' అనే నృత్య రూపకంలో నృత్యంచేసే ఎంచా ఎబిరోవా, ఒనేషియన్ స్టేవరిపాక రిబిక్‌కు చెందిన వర్తకి స్వెత్లనా అస్మిర్జిచేఁ ప్రదర్శనానికి అక్కడి ప్రజల మన్ననలు పొందారని తిఖామిర్నోవా చెప్పారు

ఈ బృందంవారు శాస్త్రీయ నృత్యాంగేతర జానపద నృత్యాలను గూడా ప్రదర్శిస్తారు.

కళాక్షేత్రంలో గడిపిన రోజులుగురించి మదామ్ బరోవా ఆనందంగా ఎాట్లాడారు

నృత్యనాటక కళాకారులకు శిక్షణ యివ్వడం గురించి ఎాట్లాడుతూ మదామ్ తిఖామిర్నోవా ఇందుకు శిక్షణ నిచ్చే పాఠశాలలు చాలా వున్నాయనీ దాన్ని బట్టి నేర్చుకొనే యీ పాఠశాలలో చేర్చుకొనే దేశాలకు తొమ్మిది సంవత్సరాలపాటు శిక్షణ యివ్వబడుతుందనీ చెప్పారు.

విలేఖరులతో అనంతరం, నృత్యనాటక కళలలో సాధించబడిన అభివృద్ధిని గురించి ప్రస్తావించగా ఆమె, పాత పునాదిపై కొత్త భావాలతో యీ కళ అభివృద్ధి చేయబడిందని చెప్పారు "మానవాళిలో నమ్మకం, ప్రేమ మా ఇతివృత్తాలు' అన్నారామె.

సోవియట్ నృత్య నాటక బృందం గౌరవార్థం సంగీత నాటక సంఘంవారు ఏర్పాటు చేసిన ఒక విందులో మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ సాంస్కృతిక ప్రతినిధివర్గాల ఆదాన ప్రదానాలు సుహృద్భావాన్ని, మైత్రిని పెంపొందజేస్తాయనీ ఇలాంటి ఆదాన ప్రదానాలు యింకా ఎక్కువ కావాలనీ" అన్నారు ప్రముఖ కళాకారులు సాహితీవేత్తలు న్యాయమూర్తులు ప్రభుత్వాధికారులు ఎవిధ కాన్సలేట్ల ప్రముఖులు యీ విందులో పాల్గొన్నారు

మద్రాసు సంగీత నాటక సంఘం అధ్యక్షులు శ్రీ కె ఎన్ వెంకట్రామన్ అతిథులకు స్వాగతం చెప్పారు

కళాకారులకు తమిళనాడ్ ఇస్కస్ సన్మానం

తమిళనాడు ఇస్కస్ (భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం) తరపున మార్చి 7 న మద్రాసులో విక్టోరియా పబ్లిక్ హాల్‌లో సోవియట్ కళాకారులకు తమిళ కళాకారులకు అభినందన సభ జరిపి వారికి (శ్రీ కన్నదాసన్ అనే సన్మాన పత్రం అందజేశారు

మదామ్ సోవియట్ కళాకారుల తిఖామిర్నోవా ఎలేక్కువను తమ భావాలను తెలియజేస్తూ యిలా అన్నారు

'భారత - సోవియట్ సాంస్కృతిక ఆదాన ప్రదాన కార్యక్రమాన్నుసరించి భారత ప్రభుత్వం ఎంపిక చేసిన యీ నృత్య బృందం భారతదేశంలో వర్యటిస్తున్నది మీ నృత్య పాఠశాలను సందర్శించి నృత్యంలో అనుభవాన్ని పెంపొందజేసుకోడానికి యీ ఎర్పాట నను మేము వినియోగించుకొంటాము భారతీయ నృత్యాలు చూడడం సోవియట్ ప్రజలకు చాలా ఆనందం కలిగిస్తుంది అందువల్ల కొన్ని భారతీయ నృత్యాలు ప్రదర్శించడానికి మేము చాలా ప్రయత్నిస్తాము.

ఇందుకు ఉదాహరణగా ఆమె నెర్పి బాలకృష్ణ విద్వాంసుడు చేసిన 'శకుంతల' నృత్య నాటకాన్ని ఉదహరించింది ఇందులో మదామ్ తిఖామిర్నోవా శకుంతలగానూ, ఎ వి ఖిన్ దుష్యంతుడుగానూ నటిస్తారు

మద్రాసు కళాక్షేత్రంలో దక్షిణ భారతీయ భరతనాట్య ప్రవీణులు పదామ్ దామరోవా వివరయంకూడా ఆమె పేర్కొన్నారు

ఈ నృత్య నాటకబృందం సోవియట్‌దేశంలోని వివిధ నాటక సమాజాలనుండి యెంపిక చేసినవారితో కూడివున్నది. వివిధ జాతులకు చెందినవారు ఇందులో వున్నారు 'విద్వాంసులకి పూర్వం చూస్కో, పెట్రోగ్రాడ్ (ప్రస్తుత లెనిన్‌గ్రాడ్)లలో రెండు నృత్య నాటక సమాజాలు మాత్రమే వుండేవి. కాని ఇప్పుడు దేశవ్యాప్తంగా 87 నృత్య నాటక సమాజాలు వున్నాయి

విదురిస్తున్న 'అందరత్తె' అనే నృత్య రూపకంలో నృత్యంచేసే ఎంచా ఎబిరోవా, ఒనేషియన్ స్టేవరిపాక రిబిక్‌కు చెందిన వర్తకి స్వెత్లనా అస్మిర్జిచేఁ ప్రదర్శనానికి అక్కడి ప్రజల మన్ననలు పొందారని తిఖామిర్నోవా చెప్పారు

ఈ బృందంవారు శాస్త్రీయ నృత్యాంగేతర జానపద నృత్యాలను గూడా ప్రదర్శిస్తారు.

కళాక్షేత్రంలో గడిపిన రోజులుగురించి మదామ్ బరోవా ఆనందంగా ఎాట్లాడారు

నృత్యనాటక కళాకారులకు శిక్షణ యివ్వడం గురించి ఎాట్లాడుతూ మదామ్ తిఖామిర్నోవా ఇందుకు శిక్షణ నిచ్చే పాఠశాలలు చాలా వున్నాయనీ దాన్ని బట్టి నేర్చుకొనే యీ పాఠశాలలో చేర్చుకొనే దేశాలకు తొమ్మిది సంవత్సరాలపాటు శిక్షణ యివ్వబడుతుందనీ చెప్పారు.

విలేఖరులతో అనంతరం, నృత్యనాటక కళలలో సాధించబడిన అభివృద్ధిని గురించి ప్రస్తావించగా ఆమె, పాత పునాదిపై కొత్త భావాలతో యీ కళ అభివృద్ధి చేయబడిందని చెప్పారు "మానవాళిలో నమ్మకం, ప్రేమ మా ఇతివృత్తాలు' అన్నారామె.

సోవియట్ నృత్య నాటక బృందం గౌరవార్థం సంగీత నాటక సంఘంవారు ఏర్పాటు చేసిన ఒక విందులో మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ సాంస్కృతిక ప్రతినిధివర్గాల ఆదాన ప్రదానాలు సుహృద్భావాన్ని, మైత్రిని పెంపొందజేస్తాయనీ ఇలాంటి ఆదాన ప్రదానాలు యింకా ఎక్కువ కావాలనీ" అన్నారు ప్రముఖ కళాకారులు సాహితీవేత్తలు న్యాయమూర్తులు ప్రభుత్వాధికారులు ఎవిధ కాన్సలేట్ల ప్రముఖులు యీ విందులో పాల్గొన్నారు

మద్రాసు రాష్ట్ర సంగీత నాటక సంఘం అధ్యక్షులు శ్రీ కె ఎన్ వెంకట్రామన్ అతిథులకు స్వాగతం చెప్పారు

భీమవరం తాలూకా కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభలు

ఆహార సమస్య, ప్రభుత్వ విధానంపై నాయకులవిమర్శ

భీమవరం మార్చి 7

వశిష్ట గోదావరిజిల్లా భీమవరంలో మార్చి 6 వ తేదీన సంత మార్కెట్‌లో జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం వి.ఎస్.శర్మ అధ్యక్షతను బహిరంగసభ జరిగింది సభలో రాష్ట్రకార్యదర్శి నాయకులు శ్రీసంకు అప్పారావు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు (సీనియర్)గార్లు మాట్లాడినారు

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం, కాష్మెంట్ ఒప్పందం ప్రస్తుత ఆహారసమస్య,ప్రభుత్వ విధానాలు, ప్రజల కర్తవ్యం గురించి నాయకులు వివరంగా మాట్లాడినారు

శివ కేసీస భీమవరం తాలూకా నవుమూరు గ్రామంలో శ్రీ యార్లగంటి పోలిశెట్టిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కపర్తి శ్రీ సంకు అప్పారావుగార్లు మాట్లాడినారు

4వ కేసీస ఎముల తాలూకా కొత్తి వాడలో శ్రీ వెంకట్ల సీతారామ శర్మ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కపర్తి శ్రీ సంకు అప్పారావుగార్లు మాట్లాడినారు

6వ కేసీస ఎముల తాలూకా కొత్తి వాడలో శ్రీ వెంకట్ల సీతారామ శర్మ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కపర్తి శ్రీ సంకు అప్పారావుగార్లు మాట్లాడినారు

శివ కేసీస ఎముల తాలూకా నవుమూరు గ్రామంలో శ్రీ యార్లగంటి పోలిశెట్టిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కపర్తి శ్రీ సంకు అప్పారావుగార్లు మాట్లాడినారు

4వ కేసీస ఎముల తాలూకా కొత్తి వాడలో శ్రీ వెంకట్ల సీతారామ శర్మ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కపర్తి శ్రీ సంకు అప్పారావుగార్లు మాట్లాడినారు

మచ్చిలీపట్నం తాలూకా ఎన్ జి ఓల యూనియన్ వీరిచ్చు యూనియన్ స్థానిక తరగతి ఉద్యోగుల యూనియన్ల తరపున శ్రీ హనిబిల్లా ఖాన్‌గారు మాట్లాడినారు

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం, కాష్మెంట్ ఒప్పందం ప్రస్తుత ఆహారసమస్య,ప్రభుత్వ విధానాలు, ప్రజల కర్తవ్యం గురించి నాయకులు వివరంగా మాట్లాడినారు

శివ కేసీస భీమవరం

రేడియో

శుక్రవారం మార్చి 11

శక 1887 ★ ఫాల్గుణ 20

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉదయం: 6.30 వందేమాతరం, భక్తి రంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగు వార్తలు, 7.15 వాద్యసంగీతం 7.20 గాంధీ మార్గము: 7.45 నాదస్వరం 8.00 ఆంధ్ర వార్తలు, 8.15 హిందీ వార్తలు 8.30 హైదరాబాద్ 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాతృ పాఠశాలకు శతిలాల్ తరిత్ర హాని, 12.05 రాష్ట్రగానం, 12.15 దేశపు కిరీయం: 12.30 కార్మికులకు, 1.00 వనితా వాణి, 1.30 ఆంధ్ర వార్తలు 1.40 హిందీ వార్తలు 1.50 తెలుగు వార్తలు 2.00 సమాప్తి

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 హైదరాబాద్ 6.00 ఆంధ్ర వార్తలు, 6.05 వాద్య బృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ప్రసక్తాంశం: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగు వార్తలు, 7.15 దీక్ష, 7.20 ముఖ్యప్రకటనలు, 7.30 జయభేరి-రూపకం, 7.45 పంగీత కచేరి, 8.55 ప్రసక్తాంశం, 9.00 ఆంధ్ర వార్తలు 9.30 సాహిత్య సంధిని - సంచికా కార్యక్రమం, 10.00 నాదస్వరం 10.30 ఆంధ్ర వార్తలు, 10.35 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఏ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం 6.30 వందేమాతరం కార్యక్రమ వివరణ, 6.40 ఆంధ్ర వార్తలు 6.45 భక్తి రంజని, 6.55 సూక్తి ముక్తావళి 7.00 తెలుగు వార్తలు 7.15 బృందగీతం 7.20 గాంధీమార్గం, 7.45 వయొలిన్, 8.00 ఆంధ్ర వార్తలు, 8.15 పంక్తిభోజనం: 8.30 తెలుగు పాటలు, 9.00 ప్రసార సమాప్తి.

11.45 వి రిలే: 12.05 ప్రసారసమాప్తి

మధ్యాహ్నం, 12.30 వి రిలే, 1.00 వి రిలే, 1.30 ఆంధ్ర వార్తలు, 1.40ఆంధ్ర వార్తలు, 1.50 తెలుగు వార్తలు 2.00 వాతావరణ సూచన 2.01 చిత్ర సంగీత్: 2.10 ఉర్దూ వార్తలు: 2.20 బనత రాజ్ రాజగురు, 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం: 6.50 పద్యపఠనం, 6.00 ఆంధ్ర వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు- ఉర్దూ, (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ప్రసక్తాంశం, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.00 తెలుగు వార్తలు 7.15 దీక్ష: 7.25 ముఖ్యప్రకటనలు: 7.30 వి. వరలే: 7.45 బురిడి లక్ష్మీనాయుడు, 8.50 ఈ రోజు పార్లమెంటులో, 8.55 ప్రసక్తాంశం: 9.00 ఆంధ్ర వార్తలు 9.15 ఉర్దూ వార్తలు: 9.30 వి. రిలే: 10.00 వయొలిన్: 10.30 ఆంధ్ర వార్తలు, 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై)

సోమ: 5.30 నుండి రాత్రి 9.30 వరకు

39.42 మీ (8355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6.30 హైదరాబాద్ వరలే, 7.45 సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

8.00 హైదరాబాద్ వరలే: 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై)
[హైదరాబాద్ మాత్రమే]

11.45 హైదరాబాద్ వరలే, 12.05 సమాప్తి.

మధ్యాహ్నం 12.30 హైదరాబాద్ వరలే 2.10 కావ్య సంగీతం. 2.30 ప్రసార సమాప్తి.

80.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం 5.30 హైదరాబాద్ వరలే, 7.00 తెలుగు వార్తలు, 7.15 హైదరాబాద్ వరలే, 8.15 ఆంగ్లం 8.30 హైదరాబాద్ వరలే: 10.00 తెలుగు పాటలు 10.30 హైదరాబాద్ వరలే: 10.35 వాతావరణ సూచన - నేటి ఛాయ - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం: 7.00 తెలుగు వార్తలు (193.5 మీటర్లపై గూడా) 7.15 సంగీతమంజరి, 7.30 నాదస్వరం: 8.00 ఆంధ్ర వార్తలు 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై)

మధ్యాహ్నం: 12.00 కార్మికులకు 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆంధ్ర వార్తలు 1.40 హిందీ వార్తలు, 1.50 తెలుగు వార్తలు, 2.00 హిందూస్థానీ సంగీతం, 2.30 ప్రసార సమాప్తి

[5.30 నుండి 6.30 వరకు 60.98 మీ గూడా]

సాయంత్రం: 6.30 పాశ్చాత్య సంగీతం, 8.00 ఆంధ్ర వార్తలు: 8.05 ప్రాంతీయవార్తలు, (193.5 మీటర్లపై గూడా) 8.20 వాతావరణ సూచన: 8.40 ఎస్. లలిత: 7.00 తెలుగు వార్తలు (193.5 మీటర్లపై గూడా) 7.15 గీతమాలిక, 7.30 జయభేరి రూపకం (తెలుగు), 7.40 గీతమాలిక, 8.00 ఆంగ్లం, 8.10 విరామ సంగీతం: 8.15మధురగీతం, 8.30 పెల్లిరై 8.45 విరామ సంగీతం: 8.50 ఈ రోజు పార్లమెంటులో, 8.55 ప్రసక్తాంశం: 9.00 ఆంధ్ర వార్తలు: 9.15 ఆంగ్లం: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 ఆంధ్ర వార్తలు: 10.35 వాతావరణసూచన - జన గణ మన - నమాప్తి.

1956 నుండి ఆరేండ్లలో, రు 900 కోట్లనుండి మూడురెట్లు పెరిగిన గ్రామీణ ఋణభారం

గ్రామీణ ఋణభారాన్ని గురించి రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యాన 1951 లో దేశ వ్యాప్తంగా వివరమైన పరిశీలన జరిగింది. ఈ పరిశీలన వివరాలను గ్రామీణ పరపతిలో సహకారసంఘాలు వహించవలసిన పాత్రను గురించిన సూచనలతో సహా వివరమైన వివిధ విషయికలు అనేక భాగాలుగా ప్రకటించబడ్డాయి. 1961-62 సంవత్సరములో గ్రామీణ ఋణభారాన్ని గురించి పెట్టుబడులు మొదలగు అంశాలను గురించి సవివరంగా మరొక పరిశీలన రిజర్వ్ బ్యాంకు తరపున జరపబడింది. ఆయా గ్రూపుల గ్రామీణ కుటుంబాల ఆస్తి విలువకు సంబంధించి, పెట్టుబడులకు సంబంధించిన పరిశీలన ఫలితాలు 1965 జూన్ నెల రిజర్వ్ బ్యాంకు బులిటిన్‌లో ప్రచురించబడ్డాయి గ్రామీణ కుటుంబాల అప్పులు వాటికి సంబంధించిన వివరాలు 1960 సెప్టెంబరు నెల రిజర్వ్‌బ్యాంకు బులిటిన్‌లో ప్రకటించబడ్డాయి ఈ పరిశీలన ఫలితాలను లోతుగా అధ్యయనం చేస్తే గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయదారుల, వ్యవసాయేతరుల కుటుంబాల వివిధ వర్గాల ఆస్తిపాస్తులు, అప్పులు, కొత్తగా పెట్టుబడులు ఎంతగా పెట్టగలుగుతున్నది ఏ వర్గంపై ఎంత ఋణభారం పెరిగినదీ వివరంగా తెలుసుకోవచ్చును వ్రస్తుతం ఈవ్యాసాలలో గ్రామీణ కుటుంబాల ఋణభారాన్ని గురించిన వివరాలు పరిశీలిద్దాము.

ఋణభారం పెరుగుదల

ప్రభుత్వ అంచనాల ప్రకారం 1956 లో గ్రామీణ ఋణభారం మొత్తం 800 కోట్ల రూపాయలు కాగా 1961-62 లో రిజర్వ్ బ్యాంకు సర్వే ప్రకారం 1962 జూన్ 30 నాటికివున్న గ్రామీణ ఋణభారం 2788 93 కోట్ల రూపాయలు, ఇందులో ధాన్య రూపములో తీసుకున్న అప్పు మొత్తము చేర లేదు. గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా చేర కుటుంబాలు ధాన్యరూపంలో అప్పులు తేవడం (నాగలు) విపరీతమైన వడ్డీరోజాతిని చెల్లించడం అందరికి తెలిసిన విషయమే, మొత్తం అప్పులో ధాన్యరూపంలో తీసుకున్న అప్పుల మొత్తం నూటికి 10 నుంచి 15 వంతుల వరకు వుంటుంది 1953 - 54 వ్యవసాయ సంతత్సరంలో గ్రామీణ ఋణభారాన్ని గురించి జరిపిన నేషనల్ శాంపిల్ సర్వే రిపోర్టు ప్రకారం గ్రామీణ కుటుంబాలు తెచ్చుకున్న మొత్తం అప్పులో నగదు రూపకంగా తెచ్చిన అప్పులు నూటికి 82 వంతులు కాగా, వస్తురూపంలో తెచ్చుకున్న అప్పులు నూటికి 18 వంతులు వున్నది. (పేజీ 10 చేరా 2 16) అంతు వల్ల వస్తురూపంలో తెచ్చిన అప్పునుకూడా కలుపుకుంటే పైన తెచ్చిన మొత్తముకన్నా హెచ్చుగానే గ్రామీణ ఋణభారం వుందని స్పష్టమవుతుంది.

1961-62 సర్వే ప్రకారం గ్రామీణ ఋణభారం బాగా పెరిగింది ఈ పెరుగుదలలో కొంతభాగం ధనిక రైతులు, భూస్వాములు వ్యవసాయాభివృద్ధికి గృహ నిర్మాణాలకు గాను పెట్టుబడులక్రింద తెచ్చిన పెద్ద మొత్తాలు వున్నా మొత్తంమీద చూస్తే పేద కుటుంబాల ఋణభారం పెరిగిన మాటకూడ యదార్థమే, ప్రణాళికల ఫలితముగా క్రైతాంగ ఆర్థిక పరిస్థితి మెరుగయిందని వాదిస్తున్నవారికి రిజర్వ్ బ్యాంకు పరిశీలన పరిశ్రాంతాలు ఎంతో కనువిప్పు కలిగించాలి.

1961-62 సర్వే ప్రకారం సాగుదార్ల కుటుంబాలలో నూటికి 6 కుటుంబాలు, సాగు దార్లు కాని కుటుంబాలలో నూటికి 52 కుటుంబాలు అప్పులో వున్నాయి మొత్తం గ్రామీణ కుటుంబాలను తీసుకుంటే నూటికి 88 కుటుంబాలు అప్పులలో వున్నాయి.

1951 సర్వే ప్రకారం సర్వే సంవత్సరానికి సాగుదార్ల కుటుంబానికి వున్న నగదు అప్పు రు. 364 సాగుదార్లు కాని కుటుంబానికి నగదు అప్పు 129 రూపాయలు కాగా 1961-62 సర్వే ప్రకారం సాగుదార్ల కుటుంబానికి వున్న నగదు అప్పు 478 సాగుదార్లు కాని కుటుంబానికి నగదు అప్పు 223, గ్రామీణ కుటుంబానికి వున్న నగదు అప్పు 406 రూపాయలు.

1951 సర్వే సంవత్సరములో సాగుదార్ల కుటుంబాలు తెచ్చిన నగదుఅప్పు రు 210లు సాగుదార్లకాని కుటుంబాలకు యిచ్చిన నగదు అప్పు 66 రూపాయలు. 1961-62 సంవత్సరంలో సాగుదార్ల కుటుంబాలు తెచ్చిననగదు అప్పు 205 రూపాయలు. సాగుదార్లుకాని కుటుంబాలు తెచ్చిన నగదు అప్పు 112 రూపాయలు గ్రామీణ కుటుంబాలు తెచ్చిన నగదు అప్పు 180 రూపాయలు.

పైన యిచ్చిన లెక్కలనుబట్టి చూస్తే 1951 సర్వే నాటికన్నా 61-62 సర్వే నాటికి సాగుదార్ల కుటుంబము పైన వున్న నగదు అప్పు 109 రూపాయలు పెరిగింది. అలాగే సాగుదార్లుకాని కుటుంబములకు నగదు అప్పు 94 రూపాయలు పెరిగింది. అయితే 61-62లో తెచ్చిన అప్పులలో సాగుదార్ల కుటుంబము తెచ్చిన నగదు అప్పు 1951 కంటె 5 రూపాయలు తగ్గగా సాగుదార్లు కాని కుటుంబము తెచ్చిన నగదు అప్పు 1951 కంటె 56 రూపాయలు పెరిగింది.

1961-62 సర్వే ప్రకారం తెచ్చిన రొక్కపు అప్పులు వాటిపైన పెరిగిన వడ్డీ మొత్తం ధాన్యాల బాకీగా ఈ క్రింది విధంగా వున్నది.

1962 జూన్ 30 నాటికి గ్రామీణ కుటుంబాల అప్పు మొత్తం అసలు - వడ్డీ మొత్తాలు రాష్ట్రాలవారీగా

రాష్ట్రము	అప్పు తీసుకున్న మొత్తం గ్రామీణ కుటుంబాలలో శాతం	అప్పు తీసుకున్న మొత్తం గ్రామీణ కుటుంబాలలో శాతం	అప్పు తీసుకున్న మొత్తం గ్రామీణ కుటుంబాలలో శాతం	అప్పు తీసుకున్న మొత్తం గ్రామీణ కుటుంబాలలో శాతం	అప్పు తీసుకున్న మొత్తం గ్రామీణ కుటుంబాలలో శాతం
1. ఆంధ్ర ప్రదేశ్	291 59	88 7	37 20	11 3	328 84
2. అస్సాం	25 27	89 5	2,95	10 5	28,22
3 బీహార్	282 27	87 5	33 19	12 5	265,47
4. గుజరాత్	144 81	94 4	8 53	5 6	153,34
5. జమ్మూ-కాశ్మీర్	12 33	97.5	0 32	2,5	12 65
6 కేరళ	59.34	95 1	3 07	4 9	62 41
7. మధ్యప్రదేశ్	167 42	83,3	33 67	16,7	201,09
8. మద్రాస్	309,49	90 6	32 02	9 4	341,51
9. మహారాష్ట్ర	169 69	92 7	13,45	7 3	183 14
10 మైసూర్	214 64	92 6	17-12	7,4	231,75
11. ఒరిస్సా	28 69	81 5	6-54	18,5	35,43
12 పంజాబు	202 53	92 0	17 68	8 0	220 21
13 రాజస్థాన్	217 64	86 8	33 19	13 2	250,83
14 ఉత్తరప్రదేశ్	292 83	87 2	43 14	12,8	336 97
15 పశ్చిమ బెంగాల్	91 91	86 9	13 89	13 1	105 79
మొత్తం	2489 10	89 2	299 83	10 8	2788 93

పై పట్టీనిబట్టి మొత్తము అప్పు రు. 2789 కోట్లలో నూటికి 89 వంతులు అప్పులు, నూటికి 11 వంతులు వడ్డీకింద పెరిగిన మొత్తము వున్నదని స్పష్టపడుతుంది, గ్రామీణ కుటుంబములకువున్న సగటు అప్పు 406 రూపాయలలోనూ 989 రూపాయలు అసలు క్రింద 44 రూపాయలు వడ్డీ క్రింద వున్నది, దేశం మొత్తంమీద సాగుదార్ల కుటుంబానికివున్న సగటు అప్పు 473 రూపాయలు కాగా ఆంధ్రప్రదేశ్‌లో సాగుదార్ల కుటుంబానికి వున్న సగటు అప్పు 702 రూపాయలు, దేశం మొత్తంమీద సాగుదార్ల కుటుంబాలలో నూటికి 87 కుటుంబాలు అప్పులో వుండగా ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 77 సాగుదార్ల కుటుంబాలు అప్పులో వున్నాయి

1962 జూన్ 30 నాటికి వివిధ ఆస్తి గ్రూపులలో కుటుంబానికి సగటున వున్న అప్పు

ఆస్తిగ్రూపు	సగటున కుటుంబానికి వున్న అప్పు రూపాయలలో
500 రూపాయలకు లోపు	99,9
500 — 1,000 —	176 1
1000 — 2,500 —	244,5
2500 — 5,000 —	370 6
5000 — 10 000 —	550 8
10,000 — 20 000 —	844 6
20,000 — ఆపైన	1787,9
అన్ని ఆస్తి గ్రూపులు	408 3

ఈ పట్టీని జాగ్రత్తగా పరిశీలిస్తే క్రింది తరగతిలోని కుటుంబాలకు ఆస్తిలో 5 వంతుల వరకు అప్పు వుంది. పై తరగతిలోని కుటుంబానికు ఆస్తిలో వున్న అప్పు 20 వ వంతుకూడ లేదు కాబట్టి క్రింది వర్గాలు అప్పు భారంలో నలిగిపోతున్నారనేది స్పష్టం

ఒక్కొక్క ఆస్తి గ్రూపుకు అప్పులో ఎంతభాగం వున్నదో ఈక్రింది పట్టీనిబట్టి తెలుసుకోవచ్చును

1962 సర్వే ప్రకారం ఒక్కొక్క ఆస్తి గ్రూపుకు (మొత్తం ఋణభారంలో) వున్న అప్పు భాగం

ఆస్తి గ్రూపు	గ్రామీణ కుటుంబాలలో ఈ గ్రూపు శాతం	ఈ గ్రూపుకున్న అప్పు మొత్తం	మొత్తం ఋణభారంలో ఈ గ్రూపుకున్న అప్పు శాతం
500 రూపాయలకు లోపు	17 9	122 96	4,4
500 - 1,000	12.2	147 96	5 3
1,000 - 2,500	22 9	383 49	13 7
2 500 - 5,000	19 0	482,65	17 3
5,000 -10,000	14 7	558 78	20 0
10 000 -20 000	8 3	481.17	17,3
20 000 ఆపైన	5 0	613,90	22,0
అన్ని ఆస్తి గ్రూపులు	100,0	2788,93	100,0

10,000 రూపాయలు ఆంతకు పైబడిన ఆస్తిగల కుటుంబాలు మొత్తం గ్రామీణ కుటుంబాలలో నూటికి 13 వంతులు, మొత్తం అప్పులో నూటికి 40 వంతులు వారిదైనప్పటికి, క్రికది రెండు తరగతుల కుటుంబాలు మొత్తం గ్రామీణ కుటుంబాలలో నూటికి 30 వంతులు కాగా, మొత్తం అప్పులో వారిపై 10 వంతులు వున్నది

1962 జూన్ 30 నాటికి వున్న రొక్కపు అప్పులో ఒక్కొక్క పరపతి ఏజన్సీకివున్న అప్పు వివరాలను క్రింది పట్టీలో చూడవచ్చు

1962 జూన్ 30 నాటికి వున్న అప్పుల మొత్తం ఆయా ఏజన్సీలవారీగా తీసుకున్న అప్పు భాగం

పరపతి ఏజన్సీ	అప్పు ఏజన్సీల ద్వారా గ్రామీణ కుటుంబాలకి ఇచ్చిన మొత్తం రొక్కపు అప్పులో శాతం	మొత్తం అప్పులో ఏజన్సీలు ఇచ్చిన అప్పు శాతం
1 ప్రభుత్వము	146 85	5 3
2 సహకార సంఘాలు	2o4 91	9 1
3. వాణిజ్య బ్యాంకులు	11.78	0 4
4. భూస్వాములు	25 88	0 9
5 వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారులు	1281 03	45 9
6 వడ్డీ వ్యాపారమే వృత్తిగా గలవారు	415 90	14.9
7. వ్యాపారస్తులు - కమీషన్ ఏజంట్లు	213 98	7 7
8. బంధువులు	190 02	8 8
9 ఇతరులు	248,97	8.9
మొత్తం	2788 9	100 0

మొత్తం అప్పులో వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారులకు వున్న అప్పు నూటికి 46 వంతులు వున్నది, వడ్డీ వ్యాపారమే వృత్తిగాగల వారికి మొత్తం అప్పులో నూటికి 15 వంతులు కమీషన్ ఏజంట్లకు నూటికి 8 వంతులు అప్పువున్నది మొత్తం అప్పులో నూటికి 70 వంతులు ఈ మూడు ఏజన్సీలకు వున్నది గ్రామాలలో వుండే 1951 సర్వేనాటికి వున్న అప్పులలో నూటికి 3 వంతులు ప్రభుత్వపు అప్పులుకాగా 3 వంతులు సహకారసంఘాల అప్పులు కాగా వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారులకు వున్న అప్పు నూటికి 25 వంతులు, వడ్డీవ్యాపారమే వృత్తిగా గలవారికి వున్న అప్పు నూటికి 44 వంతులు వున్నది

ఈ వివరాలను 1962 లోని వివరాలతో

శ్రీ వై. వి కృష్ణారావు

(ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి)

భూస్వాములో కొన్ని ప్రదేశాలలో కమీషన్ ఏజంట్లుగాకూడ వున్నారు రెండు ప్రణాళికల కాలం తరువాత కూడా నేటికి పరపతికి గ్రామీణ కుటుంబాలు ప్రధానంగా భూస్వాముల మీదనే ఆధారపడవలసి వస్తోంది.

1962 నాటికి వున్న మొత్తం గ్రామీణ అప్పులో ప్రభుత్వఅప్పు నూటికి 5 వంతులు, సహకారసంఘాల అప్పు నూటికి 9 వంతులు మాత్రమే, వాణిజ్య బ్యాంకులువున్న అప్పు నూటికి 0 4 మాత్రమే, అంటే ఈ రెండు బ్యాంకు లిచ్చిన అప్పులు లేవనే చెప్పవచ్చును.

1951 సర్వే సంవత్సరంనాటికి వున్న గ్రామీణ అప్పులలో వివిధ ఏజన్సీలకువున్న అప్పులశాతాన్ని క్రిందిఎట్టీలో చూడవచ్చును

1954 సంవత్సరం నాటికి వున్న మొత్తం గ్రామీణ ఋణ భారంలో వివిధ ఏజన్సీల ద్వారా తీసుకున్న అప్పుల భాగం.

ఏజన్సీ	1951లో తెచ్చిన అప్పులలో వివిధ ఏజన్సీలు యిచ్చిన అప్పు శాతం
1. ప్రభుత్వము	3,1
2 సహకార సంఘాలు	2,9
3 వాణిజ్య బ్యాంకులు	1.1
4. భూస్వాములు	2,0
5. వ్యవసాయ దారులైన వడ్డీ వ్యాపారులు	24.8
6. వడ్డీ వ్యాపారమే వృత్తిగా గలవారు	43.8
7 వ్యాపారస్థులు - కమీషన్ ఏజంట్లు	6.1
8. బంధువులు	14 4
9. ఇతరులు	1.8
మొత్తము	100 00

